# Telugu Paper - II

**Time : 2½ Hours ]** **PART – A & B** **[Max. Marks : 50**

**విద్యాశాఖ వారు జారీ చేసిన క్రొత్త మోడల్ పేపర్‌ను అనుసరించి మార్పు చేయబడింది**

## PART - A : Marks : 30

### మొదటి భాగము

**అ) ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు పది వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** **5**

1. పార్వతీశం మన దేశ పరిస్థితులను ఏ విధంగా బాగుపరచాలని అనుకొన్నాడు ?
2. చెన్నపట్నం స్టేషనులో రైల్వే గార్డుకు, పార్వతీశానికి జరిగిన సంభాషణా సారాంశమేమి?

**ఆ) ఈ క్రింది వానిలో ఒక పాత్ర స్వభావాన్ని గూర్చి ఆరు వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** **3**

3. కొలంబోలో థామస్ కుక్ కంపెనీ బంట్రోతు.
4. నేటాలు వెళ్ళుతున్న పెద్దమనిషి.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్నదేమిటో ఆరు వాక్యాలకు మించకుండా వ్రాయండి.** **3**

5. మార్సెల్సు హోటలులో పార్వతీశం ప్రవర్తనను బట్టి మీరేమి గ్రహించారు?
6. నిడదవోలులో పార్వతీశం రైలెక్కి సీటు పొందిన విధానాన్ని బట్టి మీరేమి గ్రహించారు?

### రెండవ భాగము

**అ) ఈ క్రింది సన్నివేశాలలో ఒకదానిలో మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి ఆరు వాక్యాలకు మించకుండా వ్రాయండి.** **3**

7. చెన్నపట్నంలో రైలు దిగగానే బండివాళ్ళతో వ్యవహరించిన పార్వతీశం స్థానంలో మీరున్నట్లయితే ఏం చేసేవారు?
8. పారిస్‌లో రైలెక్కిన పార్వతీశం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

**ఆ) ఈ క్రింది సంఘటనలలో ఒకదానిని ఆరు వాక్యాలకు మించకుండా పూరించండి.** **3**

9. ఒక సంగతి మట్టుకు ఇక్కడ రాయబుద్ధవుతోంది. పార్వతీశం చూచిన వాటిలోకల్లా గమ్మత్తుది 'అద్దాల మేడ' .............................. ఇలా ఎన్నో రకాలు.
10. ఉదయం తొమ్మిది గంటలయ్యే సరికి 'బేసిన్ బ్రిడ్జి' అనే స్టేషను వచ్చింది..................... దయచేసి 'నా టికెట్టు ఇప్పించండి' అన్నాడు.

ఇ) ఈ క్రింది వానిలో <u>ఒక అంశంపైన</u> పదిహేను వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి. 5

11. మాతృభాషలో విద్యాబోధన. 12. దూరదర్శన్ 13. విద్యార్థులు - సంఘసేవ.

ఈ) ఈ క్రింది వానిలో <u>ఒక అంశంపైన</u> లేఖ వ్రాయండి. 5

14. నీ చదువుకు తగ్గ ఉద్యోగాన్ని కోరుతూ జిల్లా కలెక్టరుగారికి లేఖ.

15. ఉగ్రవాదం వల్ల సంభవిస్తున్న నష్టాలను వివరిస్తూ మిత్రునకు (మిత్రురాలికి) ఒక లేఖ.

16. నీవు చూచి వచ్చిన యాత్రా విశేషాలను వివరిస్తూ నీ సోదరికి ఒక లేఖ.

ఉ) ఈ క్రింది జాతీయాలలో <u>మూడింటిని</u> సొంతవాక్యాలలో ప్రయోగించండి. 3

17. తామరతంపర 18. సమకట్టు 19. కుదుటపడు 20. సలాంకొట్టు 21. సతమతం అవు

## PART - B : Marks : 20

### మొదటి భాగము

అ) ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

కవిత్వానికి లేని కొత్త సమస్య ఒకటి ఇప్పుడు తలెత్తింది. కవిత్వానికి ఛందస్సు అవసరమా? అనవసరమా? ఛందస్సు అంటే ఇక్కడ గణ యతి ప్రాసలతో నిబద్ధమైన పద్య నియమావళి. అప్పకవీయమూ తదితర గ్రంథాలలో వున్నది, నన్నయ్య మొదలుకొని తిరుపతి వేంకట కవుల వరకు పండిత కవులు అనుసరించినది. భావ కవులు గేయ ఛందస్సులను అనుసరించినా, ఈ పద్య ఛందస్సులను తిరస్కరించలేదు.

ప్రశ్నలు : $4 \times 1 = 4$

1. ఛందస్సు అనగానేమి ?
2. గేయ ఛందస్సు ననుసరించిన వారెవరు ?
3. ఇప్పుడు తలెత్తిన సమస్య ఏది ?
4. భావ కవులు వేనిని తిరస్కరించలేదు ?

ఆ) ఈ క్రింది పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు
చేరి మూర్ఖుని మనసు రంజిరిపరాదు.

ప్రశ్నలు : $4 \times 1 = 4$

5. తైల మెచ్చట తీయవచ్చు ?
6. కుందేటి కొమ్ము ఎలా సాధించవచ్చు ?
7. మూర్ఖుని మనసు రంజింప చేయగలమా ?
8. ఈ పద్యానికి శీర్షిక సూచించండి.

## రెండవ భాగము

అ) ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చి వ్రాయండి. 2

9. అటుల బిత్తర పోయెదవేమి ?

10. కొందరుపన్యాసముల మూలమున నా పని చేయుదురు.

ఆ) ఈ క్రింది వాక్యాల్లో క్రియను మార్చి, వ్యతిరేకార్థక వాక్యాలుగా వ్రాయండి. 2

11. చిట్టాం మళ్ళీ బావురుమన్నది.

12. సముద్రతీరంలో పిల్ల లాడుకుంటున్నారు.

ఇ) ఈ క్రింది పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంలోకి మార్చండి. 2

13. జైల్లో కవర్లిచ్చినపుడల్లా తన కెవరున్నారని, తానెవరికి కావాలని లక్ష్మీబాయి కుమిలిపోయేది.

ఈ) ఈ క్రింది వాక్యంలో గీతగీసిన మాటను ప్రధానంగా చేస్తూ, వాక్యాన్ని తిరగ వ్రాయండి. 1

14. ఇపుడందరికీ <u>కంప్యూటర్ జ్ఞానం</u> అవసరమౌతోంది.

ఉ) ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి. 1

15. అది నవీన పరికరాలతో నిర్మించబడిన ఆదర్శ గృహము.

ఊ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి. 1

16. ఎందరో దేశభక్తులు తమ ధన, మాన ప్రాణాలను కోల్పోయారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు.

ఋ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి. 1

17. మాటల అలికిడికి చిట్టి మేలుకున్నది. చిట్టి కళ్ళు తెరవలేదు.

ౠ) ఈ క్రింది వానిలో రెండు జాతీయాలను వివరించండి. $2 \times 1 = 2$

18. పుస్తకాల పురుగు 19. వేలెత్తి చూపు 20. గొడ్డలిపెట్టు